# విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** తేది.07-03-2018.

## వాక్ ఫర్ ఉమెన్

మార్చి-8, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, 07.03.2018న విజయవాడ నగర మహిళా పోలీసులు, మహిళామిత్ర కమిటీ మెంబర్లు, నర్సింగ్ స్టూడెంట్స్, కాలేజి విద్యార్థులు, మరియు వాసవీ మహిళా మండలి వారు సాయంత్రం 7 గం॥ల నుండి 8 గం॥ల వరకు, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి సి.డబ్లూడి.గౌండ్ వరకు వరకు " వాక్ ఫర్ ఉమెన్ " కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ నందు 1000 మంది మహిళలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఈ కార్యక్రమంలో వివిద కల్చరల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం జరిగింది. ఈ కల్చరల్ ప్రోగ్రామ్‌లో ఆంధ్రప్రదేశ్ యూత్ మరియు కల్చిరల్ అంబాసిడర్ కుమారి అంభికా గారు తన నాట్య ప్రతిభతో అందరిని అలరించినారు.

మహిళలు, అన్ని రంగాల్లో తమ ఉనికిని చాటుకోవడమే కాకుండా, పలు రంగాలను శాసిస్తున్నారు ఇటు కుటుంబ వ్యవహారాలను చక్కబెట్టడమే కాకుండా, ఉద్యోగాలు చేస్తూ తమ శక్తిని నిరూపించుకున్నారు. మహిళలు అబలలు కాదు సబలలు అని చాటి చెప్పారు.

ఈ ర్యాలీలో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతమ్ సవాగ్ ఐపిఎస్ గారు, జాయింట్ సి.పి. క్రాంతిరాణా టాటా ఐపిఎస్, లా అండ్ ఆర్డర్ డిప్యూటీ పోలీస్ కమీషనర్ గజరావు భూపాల్ ఐపిఎస్ గారు , నగరంలోని ఎ.సి.పిలు ఇనెస్పెక్టర్స్, ఎస్.ఐలు, శ్రీమతి చన్నుపాటి విధ్యగారు, శ్రీమతి కీర్తిగారు పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

---xx---